
కొల్లాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు దంపతులు


అచ్చంపేటలో లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు దంపతులు


అమ్రాబాద్‌లో ఓటు వేసిన అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ


కల్వకుర్తిలో బహుజన సమాజ్ పార్టీ శ్రీనివాస్ యాదవ్..


చల్లంపల్లిలో ఓటు వేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు

అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అచ్చంపేటలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు ఆయన సతీమణి గువ్వలతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొల్లాపూర్‌లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు దంపతులు, కల్వకుర్తి మండలం చల్లంపల్లిలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఓటు వేశారు. అమ్రాబాద్‌లోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ ఓటు వేశారు. కల్వకుర్తిలో బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్ ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు.

క్లుప్తంగా

రద్దీగా రహదారులు



కల్వకుర్తి టౌన్: అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా పట్టణంలోని రోడ్లు రద్దీ దర్శనమిచ్చాయి. ఆర్టీసీ బస్సుల పైన ఎక్కి ప్రయాణించారు. ఓటేయడానికి వచ్చిన ఓటర్లతో పట్టణమంతా కిక్కిరిసింది. కల్వకుర్తి బస్టాండ్‌లో ప్రయాణికులతో నిండిపోయింది.

ఓటేసిన జెడ్పీచైర్‌పర్సన్



ఊర్కొండ: మండలంలో మొత్తం 17270 ఓట్లకు గాను పురుషులు 7,589, స్త్రీలు 7,463 మొత్తం 15,052 పోల్ కాగా 87.16 శాతం ఓటింగ్ నమోదైంది. అలాగే మండలంలోని రేవల్లిలో నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పోలింగ్ కేంద్రాల ఎమ్మెల్యే పరిశీలన

పెద్దకొత్తపల్లి: కొల్లాపూర్ శాసనసభ ఎన్నికల్లో పోలింగ్ సరళిని బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి పెద్దకొత్తపల్లి, బాచారం, కల్వకోలు, సాతాపూర్ గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

దోమలపెంటలో 66.35 శాతం

దోమలపెంట: దోమలపెంట ప్రాంతంలో 66.35 శాతం పోలింగ్ నమోదైంది. మూడు బూతులలో కలిపి మొత్తం ఓటర్లు 2,339 ఓట్లకు గాను 1,552 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటేసిన స్వతంత్ర అభ్యర్థులు

కోడేరు: మండల కేంద్రంతో పాటు కొండ్రావుపల్లికి చెందిన ఎమ్మెల్యేకు పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థులు సొప్పరి వెంకటస్వామి, విష్ణువర్ధన్‌గౌడ్‌లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు.

మొదటిసారి ఓటు వేసిన యువతీ, యువకులు

కల్వకుర్తిరూరల్: శాసనసభ ఎన్నికల్లో మొదటి సారి ఓటు లభించిన యువతీ యువకులు పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఓటు వేసిన పలువురు యువతీ యువకులు మొదటి సారి ఓటు వేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

చెంచుపెంటల్లో పోలింగ్ కేంద్రాలు

అచ్చంపేట: నల్లమల లోతట్టు ప్రాంత చెంచులు మొదటిసారి తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నికల అధికారులు చెంచుపెంటల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం. దీంతో ఆయా చెంచుపెంటల్లోని చెంచులు ప్రశాంత వాతావరణంలో ఓటు వేశారు. 9 ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో 290 మంది ఓటర్లు ఉండగా 75శాతం ఓటింగ్ జరిగింది. గతంలో 25 కిలో మీటర్ల దూరం కాలినడకన వెళ్లాల్సి వచ్చేదని, మేయు ఉన్న దగ్గర పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.

పటిష్ట బందోబస్తు

నక్సల్స్ ప్రభావిత, సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారయంత్రాంగం అదనపు బలగాలను మోహరించారు. అచ్చంపేట డీఎస్పీ కోనం కృష్ణకిశోర్ ఆధ్వర్యంలో సీఐ అనుదీప్, ఎస్‌ఐలు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. మూడు కంపెనీల కేంద్ర బలగాలతో పాటు కర్ణాటక పోలీసులు,సీఆర్‌పీఎఫ్ అదనపు బలగాలను రప్పించారు.

పోలింగ్ ప్రశాంతం

- వలుచోట్ల ఈవీఎంల మొరాయింపు
- అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు


పెంట్లవెల్లి జటప్రోలులో వృద్ధురాలిని వీల్‌చైర్‌పై తీసుకెళ్తున్న ఎన్నికల సిబ్బంది

అచ్చంపేట: నల్లమలలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5గంటలకు ముగిసింది. ఉదయం ఆరుగంటలకు వివిధ పార్టీల ఏజెంట్లు ఆధ్వర్యంలో మాక్‌పోలింగ్ ప్రారంభించి 50 ఓట్లు వేశారు. అనంతరం వాటిని తొలగించి పోలింగ్ ప్రారంభించారు. అచ్చంపేట బాలుర ఉన్నత పాఠశాల 88,టంగాపూర్ 95 బూత్‌లో ఓటర్లు 5 గంటల తర్వాత కూడా బారులు తీరారు. ఎన్నికల అధికారులు వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. అచ్చంపేట అసెంబ్లీ స్థానానికి 14 మందిఅభ్యర్థులు పోటీ పడ్డారు. అచ్చంపేట, లింగాల,అమ్రాబాద్, ఉప్పునుంతల, బల్మూర్, పదర, వంగూరు, చారకొండ మండలాల పరిధిలో 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని 73 పోలింగ్ కేంద్రంలో సాయంత్రం 6.30 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకుండ ఎస్‌ఐ గురుస్వామి శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

పెంట్లవెల్లి: ప్రతి గ్రామంలో ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలు గ్రామాలలో దాదాపు 80 శాతం పైగా పోలింగ్ నమోదైంది.

తాడూరు: మండల కేంద్రంలోని 247 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్‌కు ఆలస్యంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. ప్రశాంతంగా ఓటర్లు ఆయా కేంద్రాలకు వచ్చి ఓటును వినియోగించుకున్నారు.

లింగాల: మండలంలో 34 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు పోలింగ్ సరళి పరిశీలించారు. మండలంలోని అప్పాయపల్లి, చెన్నంపల్లిలో కేంద్రాలలో రాత్రి 7 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండలంలోని కొన్ని గ్రామాల్లో చిన్న చిన్న ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అమ్రాబాద్ సీఐ ఆదిరెడ్డి సమక్షంలో ప్రత్యేక పోలీసు బలగాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో వికలాంగులను వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పోలింగ్ కేంద్రం లోపలికి తీసుకెళ్లి ఓటు వేయించారు. 74 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో మొదటి సారిగా నల్లమలలోని చెంచు పెంటల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో సిబ్బంది నిబంధనలను అనుసరిస్తూ చెంచులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మన్ననూర్‌లోని పోలింగ్ కేంద్రంలో 225 బూత్‌లో కొంత సమయం పాటూ ఈవీఎంలు మొరాయించాయి. అమ్రాబాద్ మండలంలో 77.96 శాతం ఓట్లు పోల్ అయినట్లు అధికారులు సిబ్బంది తెలిపారు.

చారకొండ: అచ్చంపేట్ నియోజకవర్గం చారకొండ, తిమ్మాయిపల్లి గ్రామాల్లో ఎన్నికల సరళిని అచ్చంపేట్ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు పరిశీలించారు. మండలంలోని శేరిఅప్పారెడ్డిపల్లిలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి వారి సతీమణి అశ్లేషరెడ్డితో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థులు..

కల్వకుర్తిరూరల్: కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు తమ సొంత గ్రామమైన ఖానాపూర్‌లో, బీజేపీ అభ్యర్థి ఆచారీ ఆమనగల్‌లో, పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జడ్చర్ల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ఓటు వేశారు.

అచ్చంపేట రూరల్: అచ్చంపేట శాసనసభ ఎన్నికల్లో వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నడవలేని స్థితిలో ఉన్న వారికి వీల్ చైర్‌ను అధికారులు ఏర్పాటు చేశారు.

కొల్లాపూర్‌లో నేతల ఓటింగ్

కొల్లాపూర్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డి ఆయన సతీమణి విజయ, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు దంపతులు కొల్లాపూర్‌లోని ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు ఆయన సతీమణితో కలిసి పెద్దకొత్తపల్లి మండలం మహాసముద్రం గ్రామంలో, స్వతంత్ర అభ్యర్థి కర్నె శిరీష అలియాస్ బర్రెలక్క పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.


కమ్మరెడ్డిపల్లిలో ఓటేసేందుకు వరుసలో ఓటర్లు


పెద్దూరులో బారులు తీరిన ఓటర్లు


తాడూరు మండల కేంద్రంలో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు


మన్ననూర్‌లో అస్వస్థతకు గురైన మహిళకు ప్రథమ చికిత్స కోసం తరలిస్తున్న ఆశ కార్యకర్తలు


అచ్చంపేట లింగోటంలో..


మార్చాలలో ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు


లింగాల మండలం సూరాపూర్‌లో..


మాచారంలో దివ్యాంగురాలిని తీసుకొస్తున్న ఎన్నికల సిబ్బంది


పెంట్లవెల్లిలో ఓటు హక్కు వినియోగించున్న దంపతులు


వంగూరులో మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకున్న విద్యార్థిని

ఓటింగ్ సరళి పరిశీలన


ఓటరు జాబితాలో పేరును చెక్ చేస్తున్న సిబ్బంది


తెలకపల్లి మండలం ఆలేరులో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

తెలకపల్లి: ఆలేరు, పెద్దూరు గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి బూతులను సందర్శించి ఓట్ల ప్రక్రియను తెలుసుకున్నారు. మండలంలోని గౌరారంలో ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జక్క రఘునందన్‌రెడ్డి, బైకాని శ్రీనివాస్ యాదవ్‌లు పోలింగ్‌ను పరిశీలించారు. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.


గౌరారంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న


ఓటు వేసేందుకు వస్తున్న చెంచు మహిళ


అచ్చంపేట మండలం నడింపల్లిలో బారులు తీరిన ఓటర్లు

84 శాతం పోలింగ్ నమోదు

వంగూరు: మండంలోని పోతారెడ్డిపల్లిలో ఈవీఎం మొరాయించడంతో గంటపాటు పోలింగ్ నిలిచిపోయింది. మండలంలో 32,725 ఓట్లకు గాను 27,386 ఓట్లు పోలయ్యాయి. దాదాపు 84 శాతం ఓటింగ్‌శాతం నమోదైంది. మండలంలో అత్యధికంగా ఉల్లంపల్లిలో 93 శాతం ఓటింగ్ నమోదైంది. గ్రామంలో 524 ఓట్లకు గాను 488 ఓట్లు పోలయ్యాయి.

కేంద్రాల వద్ద 144 సెక్షన్


కల్వకుర్తిలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

కల్వకుర్తి /కల్వకుర్తి టౌన్: నియోజకవర్గంలో సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఉదయం 5.30 మాక్ పోలింగ్ నిర్వహించిన పోలింగ్ అధికారులు, 7 గంటలకు పోలింగ్ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండటంతో, పోలీసులు 200 మీటర్ల దూరం వరకు ఎవ్వరిని అనుమతించలేదు. పార్టీల కార్యకర్తలు పోలింగ్ కేంద్రం బయట ఓటు వేయడానికి వచ్చిన వారిని ఓటేయాలని అభ్యర్థించారు. పట్టణంలోని బలరాంనగర్ కాలనీలోని 89వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎంపై సిరా గుర్తు ఓ పార్టీ అభ్యర్థిపై ఉందని పలువురు పీఓకు ఫిర్యాదు చేశారు. కల్వకుర్తి రిటర్నింగ్ అధికారి శ్రీను, డీఎస్పీ పార్థసారథి పోలింగ్ బూత్‌కు చేరుకొని పరిస్థితిని చక్కబెట్టి పోలింగ్ నడిచేలా చూశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు సహాయకులుగా ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌ఓలు వారి ఓటును వెతికిపెట్టారు. ఉదయం పోలింగ్ ప్రారంభమైన సమయం నుంచి 9 గంటలకు 5 శాతం, 11 గంటలకు 18 శాతం, మధ్యాహ్నం 1 గంటలకు 39.5 శాతం, మధ్యాహ్నం 3 గంటలకు 60.1 శాతం పోలింగ్ నమోదైనట్లుగా రిటర్నింగ్ అధికారి శ్రీను తెలిపారు. సాయంత్రం 5 గంటలు దాటినా పలు పోలింగ కేంద్రాలలో క్యూలైన్లలో వేచిఉన్న ఓటర్లందరిని ఓటుహక్కు వినియోగించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను, ఓట్ల లెక్కింపు చేపట్టే ఇబ్రహీంపట్నంలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు అధికారులు పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు.